క్లుప్తంగా

భవన నిర్మాణ కార్మిక సంఘం కమిటీ ఎన్నిక



నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

ఆత్మకూర్(ఎస్) : మండల కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం పాత సూర్యాపేట గ్రామ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా చెరుకుపల్లి వీరయ్య, ప్రధాన కార్యదర్శిగా టి.ఎల్లయ్య, ఉపాధ్యక్షుడిగా నెమ్మాది ఎల్లయ్య, సహాయ కార్యదర్శిగా కే.సుధాకర్, కోశాధికారిగా బి.మంగయ్య సభ్యులుగా నాగరాజు, లక్ష్మణ్, యాదగిరిరెడ్డి, ముత్తయ్యను ఎన్నుకున్నారు. అనంతరం ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, జిల్లా కమిటీ సభ్యులు సామా నర్సిరెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కృషిచేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను మంజూరు చేయాలని, నూతన లేబర్‌కార్డులు తక్షణమే అప్రూవల్ చేయాలని డిమాండ్ చేశారు.

చామల గెలుపుతో మొక్కు తీర్చుకున్న రేఖ



ముత్యాలమ్మ దేవాలయంలో కొబ్బరికాయలు కొడుతున్న డాక్టర్ రేఖ

అర్వపల్లి : భువనగిరి ఎంపీగా చామల కిరణకుమార్‌రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడంతో మండల పరిధిలోని అడివెంల గ్రామ ముత్యాలమ్మతల్లి దేవాలయంలో బుధవారం జాతీయ టెన్నిస్ క్రీడాకారిణి, రేఖ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ మొక్కు తీర్చుకున్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి మొట్టమొదటిగా గ్రామానికి వచ్చి ముత్యాలమ్మ దేవాలయంలో పూజలు చేసి ఇక్కడి నుంచే ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. అయితే ఈ సందర్భంగా కిరణ్‌కుమార్‌రెడ్డి ఎంపీగా గెలిస్తే 101కొబ్బరికాయలు కొడతానని మొక్కుకున్నానని, ఇందులో భాగంగా కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నట్లు ఆమె వెల్లడించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మడ్డి పద్మ, ఎడ్ల సైదులు, మచ్చ లింగయ్య, మాదగాని అంజయ్య, ఎ.రవి, బి.వెంకన్న, శివ, పేరెల్లి ఉప్పలయ్య, వెంకన్న, యేసు, అన్వర్, గణేష్, లతీఫ్, సత్తయ్య, నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీకి అవకాశం కల్పించాలి

సూర్యాపేటటౌన్ : ఉపాధ్యాయ బదిలీల్లో 317జీఓ ద్వారా పరస్పర బదిలీల్లో జిల్లాకు వచ్చిన ఉపాధ్యాయులకు బదిలీకి అవకాశం కలిపించాలని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మరో పదిరోజుల్లో ఆ ఉపాధ్యాయులు బదిలీకి కావాల్సిన రెండు సంవత్సరాల కనీస సర్వీస్ పూర్తి చేసుకోబోతున్నారని, వారిని కూ డా బదిలీల్లో అర్హులుగా పరిగణించాలన్నారు.

విద్యుదాఘాతంతో గేదెలు మృతి



మృతి చెందిన గేదెల వద్ద విలపిస్తున్న రైతులు

అర్వపల్లి : విద్యుదాఘాతంతో రెండు పాడి గేదెలు మృతి చెందగా మరో రెండు గేదెలకు తీవ్రగాయాలయ్యాయి. వివరాల ప్రకారం.. జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన నిమ్మల చినయాదయ్య, నిమ్మల చినపాపయ్యలకు చెందిన పాడిగేదెలు బుధవారం మేతకోసం తుంగగూడెం వెళ్లే దారి వైపు వెళ్లి మేస్తుండగా అప్పటికే పొలంలో విద్యుత్ వైర్లు తెగిపడి ఉండడంతో విద్యుదాఘాతానికి గురై రెండు గేదెలు అక్కడికక్కడే మృతి చెందగా మరో రెండు గేదెలకు తీవ్ర గాయాలయ్యాయి. మృతి చెందిన గేదెలు సుమారు రూ.1.60లక్షల విలువ చేస్తాయని బాధిత రైతులు వాపోయారు. కాగా మరో రెండు గేదెలు చావు బతుకుల్లో ఉండగా వైద్యం చేయిస్తున్నారు. సంబంధిత అధికారులు నష్టపరిహారం అందేలా చూడాలని స్థానిక ఎంపీటీసీ నర్సింగ నాగమ్మశ్రీనివాస్‌గౌడ్ కోరారు.

చెరువుమట్టి.. చేనుకు మేలు

- పొలాలకు ఒండ్రు తరలించడంపై రైతుల ఆసక్తి
- సారవంతం కానున్న భూములు
- పెరగనున్న నీటినిల్వ సామర్థ్యం



కొమ్మాల చెరువులో ఒండ్రుమట్టి తరలింపు పనులు చేస్తున్న ఉపాధికూలీలు

అర్వపల్లి : చెరువుల్లోని ఒండ్రుమట్టిని పొలాలకు తరలించడంతో భూమి సారవంతం అవుతుండటంతో రైతులు తమ పొలాల్లోకి తరలించేందుకు ఆసక్తి చూపుతున్నారు. గతంలో కన్నా ఈసారి చెరువు పూడికమట్టిని ఎక్కువగా పంటలకు వాడుతున్నారు. ఉపాధిహామీ పథకం పనుల్లో భాగంగా మండల వ్యాప్తంగా ఎక్కువగా చెరువుల్లో పూడికతీత పనులు జరుగుతున్నాయి. దీంతో ఈ పథకంలో రైతులు ఒండ్రుమట్టిని తమ పంటలకు ట్రాక్టర్లలో తరలించుకుంటున్నారు.

19వేల ట్రిప్పులకు పైగా ఒండ్రు తరలింపు..

జాజిరెడ్డిగూడెం మండలంలో ఈ వేసవిలో ఆయా గ్రామాల్లోని చెరువుల నుంచి రైతులు వానాకాలం పంట సీజన్‌కు గాను తమ పొలాలకు ఇప్పటి వరకు సుమారు 19వేల ట్రిప్పులకు పైగానే ఒండ్రుమట్టిని తరలించుకున్నారు. చెరువు మట్టిలో 70శాతం ఒండ్రు, 30శాతం బంకమట్టి, పంటలకు అవసరమయ్యే నత్రజని, భాస్వరం, పొటాష్‌తో పాటు సూక్ష్మపోషకాలు ఉంటాయి. చెరువు మట్టి భూముల్లో వేయడంతో నీటినిల్వ సామర్థ్యం పెరిగి అధిక దిగుబడులు వస్తాయి. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించుకోవచ్చు. అయితే మండలంలో ఇప్పటి వరకు ఈ సీజన్‌లో ఉపాధి పథకంలో కూలీలకు సుమారు రూ.3కోట్ల వరకు ఖర్చు జరిగింది. ఇందులో సుమారు రూ.కోటి వరకు చెరువు పూడికతీత పనులకు ఖర్చు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. రైతులు ఎకరాకు సుమారు 20ట్రాక్టర్ల మట్టిని పోయించారు. ఒక్కో గ్రామపంచాయతీలో సుమారు 1000 ట్రిప్పులకు పైగానే ఒండ్రుమట్టిని పొలాలకు వినియోగించారు.



ఒండ్రుమట్టిని ట్రాక్టర్‌లో తీసుకెళ్తున్న రైతు

20ట్రాక్టర్ల ఒండ్రుమట్టిని పోయించా



భూమి సారవంతం కోసం నా పొలంలో చెరువు ఒండ్రుమట్టిని 20 ట్రాక్టర్ల వరకు తోలుకున్నాను. ఈ మట్టితో భూమిలో బలం పెరిగి పంట దిగుబడి పెరగడంతో పాటు ఎరువుల వాడకం కూడా తగ్గనుంది.

– బాసాని సైదులు, రైతు, కాసర్లపహాడ్

ఒండ్రుమట్టిపై రైతులు ఆసక్తి చూపుతున్నారు



ఈసారి రైతులు ఎక్కువగా తమ పంటపొలాలకు చెరువు మట్టిని తోలుకుంటున్నారు. ఒండ్రుమట్టిలో భూమికి కావాల్సిన పోషక విలువలు ఉంటాయి. ఇవి పంటల అధిక దిగుబడులకు దోహదపడతాయి. ప్రస్తుతం చాలా గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో పూడికతీత పనులు కొనసాగుతున్నాయి. దీంతో రైతులు ఉపాధి పనులు జరిగే చోటకు వచ్చి ఒండ్రుమట్టిని ట్రాక్టర్ల ద్వారా అద్దె చెల్లించి మరి తీసుకెళ్తున్నారు.

– సీహెచ్.ఉపేందర్, ఏపీఓ

శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న నెమ్మాది వెంకటేశ్వర్లు

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలో ఈనెల 15, 16, 17తేదీల్లో నిర్వహించే సీపీఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో మడ్డి అంజిబాబు అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మోదీ రెండు దఫాలు ప్రధానిగా పరిపాలన చేసి అనుసరించిన విధానాల మూలంగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో తన ప్రతిష్ట మసకబారిందన్నారు. మతం, కులం పేరుతో రాజకీయాలు చేసిన మోదీని అయోధ్యలో వెనక్కికొట్టడం శుభ పరిణామన్నారు. 400సీట్లు వస్తాయని విస్తృత ప్రచారం చేసిన మోదీకి సొంతంగా మ్యాజిక్ ఫిగర్ కూడా రాలేదన్నారు. దేశంలో తనకు ఎదురులేదని ముచ్చటగా మూడోసారి 400సీట్లతో అధికారంలోకి వస్తావని విర్రవీగిన మోదీకి దేశ ప్రజలు తగిన తీర్పునిచ్చారని అన్నారు. దేశ వ్యాప్తంగా రాజకీయాలు వేగంగా మారుతున్న సందర్భంలో పార్టీ నాయకులను, కార్యకర్తలను చైతన్యం చేయడం కోసం రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ తరగతులను జయప్రదానికి అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, మండల నాయకులు నెమ్మాది అడివయ్య, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, కొండమీది రాములు, నెమ్మాది లక్ష్మమ్మ, ఇరుగు రమేష్, బుచ్చిరాములు, గోపాల్‌దాసు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

రాజగోపాల్‌రెడ్డి, చామలకు అభినందనలు



రాజగోపాల్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి అభినందనలు తెలుపుతున్న అభిషేక్‌రెడ్డి

అర్వపల్లి : భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో బుధవారం హైదరాబాద్‌లో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జ్, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని తుంగతుర్తి నియోజకవర్గ పార్లమెంట్ ఇన్‌చార్జ్ కోడూరు వాసి సామ అభిషేక్‌రెడ్డి కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

విత్తనాలు, ఎరువులు సబ్సిడీపై అందించాలి



తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అర్వపల్లి : ప్రస్తుత వర్షాకాలం పంట సీజన్‌కుగాను రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను సబ్సిడీపై సకాలంలో అందించాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆర్‌ఐ పాటి వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ప్రభుత్వం ఈనెలాఖరు వరకు రుణమాఫీ చేయాలని, సరిపడా విత్తనాలను అందించాలన్నారు. 50శాతం సబ్సిడీపై యంత్ర పరికరాలను ఇవ్వాలని కోరారు. ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీని అమలు చేసి రైతులకు కొత్త రుణాలను ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఫసల్ బీమా పథకం రైతులందరికి ఇవ్వాలని, దాని ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించాలన్నారు. అదే విధంగా అకాల వర్షాలతో పంటనష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, పోలెబోయిన పెదలింగయ్య, వడకాల బయ్యన్న, పల్లెర్ల సోమన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీఉమామహేశ్వరస్వామి ఆలయంలో రుద్రాభిషేకం



రుద్రాభిషేకం నిర్వహిస్తున్న వేదపండితులు

చివ్వెంల(సూర్యాపేట) : మండల పరిధిలోని ఉండ్రుగొండ గ్రామశివారులోని గిరిదుర్గంలో వెలిసిన శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయం ప్రాంగణంలో వెలిసిన శ్రీఉమామహేశ్వర స్వామి ఆలయంలో బుధవారం వైభవంగా రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు బ్రహ్మశ్రీ మనోహరశర్మ వేద మంత్రోచ్చరణతో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చకిలం కృష్ణకుమార్, బండకవి కృష్ణమోహన్, కట్టికోల మధుసూదన్‌రావు, శ్రీరాములు పాల్గొన్నారు.

ఉప్పల జార్జి కుటుంబానికి పరామర్శ



ఉప్పల జార్జి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సర్వోత్తంరెడ్డి తదితరులు

నాగారం : మండల పరిధిలోని పేరబోయినగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉప్పల జార్జి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి తనయుడు, ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి బుధవారం మృతుడి దశదిన కర్మకు హాజరై, మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దరూరి యోగనందచార్యులు, ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, గుడిపాటి నర్సయ్య, రాజేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వేల్పుల రమేష్, శీగ నసిర్‌గౌడ్, ఎలమకంటి సోమన్న, యానాల ఇంద్రసేనారెడ్డి, గండమల్ల లక్ష్మయ్య, రాజు, ఉప్పలయ్య, నాగరాజు, శ్రీనివాస్, వెలుగు రమేష్, సురేష్, సత్తయ్య, సోమయ్య తదితరులు ఉన్నారు.

ఘనంగా మాసకల్యాణం

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభు శంభు లింగేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం మాసకల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివార్ల విగ్రహాలను పూలు, పట్టు పీతాంబ్రాలతో అందంగా అలంకరించారు. అనంతరం పుణ్యావచనం, పంచామృతాభిషేకాలు, మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. తదనంతరం స్వామివారి కల్యాణ ఘట్టాన్ని పూర్తిగావించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత



పెన్‌పహాడ్ : అనంతారంలో మొక్కలకు నీరుపోస్తున్న జిల్లా పంచాయతీ అధికారి సురేష్‌కుమార్

పెన్‌పహాడ్ : పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని జిల్లా పంచాయతీ అధికారి సురేష్‌కుమార్ అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని అనంతారం గ్రామంలోని ఆవులచెరువు అమృత్ సరోవర్ ట్యాంకు మీద ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. తడి,పొడి చెత్త షెగ్రిగేట్ చేయాలని, కంపోస్టు సిద్ధం చేయుట, ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మించుకోవాలన్నారు. నీటి సంరక్షణ గురించి, భూమి విలువ గురించి భూమిని ఎలా కాపాడుకోవాలని, మొక్కలు ఎలా నాటి, పర్యావరణాన్ని కాపాడుకోవాలనే విషయాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలోని నర్సరీని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, ఏపీఓ రవి, టీఏ ఏకస్వామి, పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఫీల్డ్‌అసిస్టెంట్ భేగం, ఉపాధి కూలీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ

అర్వపల్లి : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం మండల పరిధిలోని కాసర్లపహాడ్ చెరువుకట్టపై ఉపాధిహామీ పథకంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ సిబ్బంది, కూలీలు పర్యావరణ పరిరక్షణ కోసం కృషిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఉపాధిహామీ టీఏ నాగమణి, ఫీల్డ్‌అసిస్టెంట్ కూలీలు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

సూర్యాపేట : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ పాటుపడాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మినీట్యాంక్‌బండ్‌పై హరితహారం ఇన్‌చార్జ్‌లు వీసం , వసుంధర ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడారు. కాలుష్య నివారణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో డీఈ సత్యారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాగారం : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఎంపీడీఓ ధార శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉపాధిహామీ కూలీలతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పర్యావరణాన్ని పరిరక్షించాలని, నీటిని వృథా చేయవద్దన్నారు. నీటి నిలువలు పెంచుకోవాలన్నా, గ్రౌండ్ వాటర్ రీఛార్జ్ చేసుకోవలన్నా ప్రతీ ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మాణం చేసుకోవాలన్నారు. వర్షపు నీటని వడిసిపట్టేలా డ్రైయినేజీ, పాయింట్స్ దగ్గర వ్యక్తిగత, కమ్యూనిటీ ఇంకుడు గుంతల నిర్మాణంలు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వర్మీకంపోస్ట్, చెత్త నుంచి సంపద తయారీ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్, ఏపీఓ రవి, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఏఎన్ఎం, ఫీల్డ్‌అసిస్టెంట్‌లు, ఉపాధికూలీలు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.



అర్వపల్లి : చెరువుకట్టపై మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధి సిబ్బంది, కూలీలు



సూర్యాపేట : మొక్కలు నాటుతున్న కమిషనర్ శ్రీనివాస్



నాగారంలో మొక్కలు నాటి నీరుపోస్తున్న ఎంపీడీఓ ధార శ్రీనివాస్

పీపుల్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో తాగునీటి వసతి



బోర్ మోటారును ప్రారంభిస్తున్న ప్రతినిధులు

చిలుకూరు : మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం పీపుల్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన బోరు, విద్యుత్ మోటార్‌ను బుధవారం ఆ సంస్థ డైరెక్టర్ జెర్సిపాల్, బోర్ వెల్ సంస్థ ప్రతినిధి కర్రె ఏసుదాసు ప్రారంభించారు. ఈ సందర్భంగా జెర్సిపాల్ మాట్లాడుతూ.. గ్రామంలోని పేద విద్యార్థులకు తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో ట్యూషన్ పాయింట్, గ్రామ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పులగం లక్ష్మీనారాయణ, నిర్వాహకులు అబ్రహం, కె.లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్య కేంద్రాలపై దాడులు నిలిపివేయాలి

శాలిగౌరారం: నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తున్నారంటూ గ్రామీణ వైద్య కేంద్రాలపై వైద్య శాఖ అధికారులు చేస్తున్న దాడులను నిలిపివేయాలని గ్రామీణ వైద్యుల సంఘం సీనియర్ ప్రతినిధి వీపూరి పరాంకుశం అన్నారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన మండల గ్రామీణ వైద్యుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐఎంఏ వైద్యుల వద్ద కనీసం ఆరు సంవత్సరాలు పనిచేసి శిక్షణ పొందిన తర్వాతే గ్రామీణ వైద్యులు ప్రజలకు కనీస వైద్య సేవలను అందిస్తున్నారన్నారు. ఈక్రమంలో నిబంధనలకు విరుద్ధంగా గ్రామీణ వైద్యులు పనిచేస్తున్నారంటూ ఎస్ఎంసీ(స్టేట్ మెడికల్ కౌన్సిల్), ఎన్ఎంసీ(నేషనల్ మెడికల్ కౌన్సిల్), ఐఎంఏ(ఇండియన్ మెడికల్ అసోసియేషన్) ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యుల ప్రాథమిక చికిత్స కేంద్రాలపై అధికారులు దాడులు చేస్తూ కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు.

ప్రమాదకరంగా మూలమలుపులు

- ఏడు కిలోమీటర్లు 30మలుపులు
- కనిపించని హెచ్చరిక బోర్డులు
- ప్రమాదాల బారినపడుతున్న వాహనదారులు



అన్నారం గ్రామశివారులో ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు



సంగెం-అన్నారం మధ్య ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు

తుంగతుర్తి : గ్రామాల మధ్య ఉన్న లింక్‌రోడ్లు మూలమలుపులతో ప్రమాదకరంగా మారాయి. దీంతో పలువురు వాహనదారులు గాయాలపాలవుతున్నారు. తుంగతుర్తి మండలంలోని అన్నారం గ్రామం నుంచి సంగెం గ్రామాలని వెళ్లే ప్రధాన ఆర్‌అండ్‌బీ రహదారి మూలమలుపులతో ప్రమాదకరంగా మారింది. అన్నారం ఎక్స్‌రోడ్డు నుంచి సంగెం గ్రామానికి మధ్య ఉన్న 7కిలోమీటర్ల దూరంలో 30మూలమలుపులు ఉన్నాయి. ఈ మూలమలుపులు దగ్గరదగ్గరగా ఉండటంతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు కనపడకపోవడంతో వాహనదారులు తరచు ప్రమాదాల భారీన పడుతున్నారు. దీనికి తోడు ఈ దారివెంట రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు అల్లుకుపోయి ఉండడం, అదే విధంగా ఎలాంటి సూచికబోర్డులు లేకపోవడంతో ఎదురుగా వస్తున్న వాహనాలు దగ్గరికి వచ్చేవరకు కనపడకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ మూలమలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో వేగంగా వచ్చే వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో ఈ రహదారివెంట ఆటోలు, బైక్‌లు బోల్తాపడి పలువురు గాయాలైన సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించి, ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

రోడ్ల వెంట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి



అన్నారం మూలమలుపుల వద్ద ప్రమాదాలు నివారించడానికి ఆర్‌అండ్‌బీ అధికారులు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి. మూలమలుపులు అధికంగా ఉండటంతో రాత్రి సమయాల్లో ఎదురుగా వచ్చే వాహనాలు దగ్గరికి వచ్చే వరకు కన్పించకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అలాగే రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను వెంటనే తొలగించాలి.

– బుర్ర శ్రీనివాస్, సీపీఎం మండల కార్యదర్శి

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

చిలుకూరు : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి దేవర మల్లేశ్వరి అన్నారు. మహిళా సమాఖ్య ఏర్పడి 71 వసంతాలు పూర్తయిన సందర్భంగా బుధవారం చిలుకూరు మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని ఆమె ఆరోపించారు. మహిళల పట్ల చులకన భావన, అసమానతలు ఉండవద్దని అన్నారు. అనంతరం మహిళా సమాఖ్య జెండాను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య మండల కార్యదర్శి సాతులూరి అలివేలు, మౌనిక, లక్ష్మి, నాగేంద్ర, సుజాత, మంగమ్మ, పద్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరణలో పాల్గొన్న మహిళలు

'నీట్'లో మోడల్‌స్కూల్ విద్యార్థుల ప్రతిభ



శిగ గౌతమి



ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నాగారం : మండల పరిధిలోని పసునూర్ మోడల్‌స్కూల్ విద్యార్థులు నీట్ ర్యాంకులు సాధించి ప్రతిభ కనబర్చారు. తుంగతుర్తి మండంలోని వెంపటి గ్రామానికి చెందిన శిగ గౌతమి, నాగారం మండల కేంద్రానికి చెందిన బద్దం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీట్ ర్యాంకులను సాధించారు. శిగ గౌతమి 512/720, బద్దం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 537/720 మార్కులు సాధించారు. ఓబీసీ కేటగిరిలో శిగ గౌతమి 90,580ర్యాంకు, జనరల్ కేటగిరిలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 1,57,809 ర్యాంకుల సాధించినట్లు ప్రిన్సిపల్ కుంట రమేష్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.